ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు

విశ్వంభర, హయత్ నగర్ : మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియలో భాగంగా మంగళవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గం లోని హయత్ నగర్ , లెక్చరర్స్ కాలనీల నూతన కమిటీలను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని మున్సిపాలిటీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ కోఇన్‌చార్జి క్యాదాస్ సతీష్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం ని ర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి ఎర్ర రవీందర్, ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ హాజరై ఉద్యమ ఆవశ్యకత, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, నాయకుల బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై కార్యకర్తలకు తెలియజేశారు. లెక్చరర్స్ కాలనీ నూతన అధ్యక్షు లుగా కొంగరి నవీన్, అధికార ప్రతినిధిగా పరందా జగదీష్, ప్రధాన కార్యదర్శిగా బాటిలా సతీష్, ఉపాధ్యక్షులుగా పరందా చందు, కోశాధికారిగా కొమ్ము శివ, హయత్ నగర్ డివిజన్ నూతన అధ్యక్షులుగా బట్టీల కుమార్, అధికార ప్రతినిధిగా కొంగళి జానకి రామ్, ప్రధాన కార్యదర్శిగా పిడిగాలా అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులుగా తోట్ల శ్రీనివాస్, కోశాధికారిగా అంజన్ కుమార్, కార్యదర్శగా దుబ్బాక సతీష్ ఎన్నికయ్యారు.

సెప్టెంబర్ 1 తెలంగాణ ఉద్యోగుల జీవితాలకు చీకటి రోజు

విశ్వంభర, సరూర్ నగర్ : సెప్టెంబర్ 1 తేదీ తెలంగాణ ఉద్యోగుల జీవితాలకు చీకటి రోజు అని , ఓ పి ఎస్ విధానాన్ని రద్దు చేసి సి పి ఎస్ అమలు పరచి తెలంగాణ ఉద్యోగుల భవిష్య త్తును చీకటికి లోకి నెట్టిన రోజు అని ఉద్యోగులు అన్నారు. సెప్టెంబర్ 1 వ తేదిని సి పి ఎస్ విద్రోహ దినంగా నిర్వహించారు. సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలోసి పి ఎస్ రాష్ట్ర ఉద్యోగుల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యలో తహసీల్దార్ వేణుగోపాల్ , నాయబ్ తహసీల్దార్ భాను ప్రసాద్ సమక్షంలోసి పి ఎస్ ఉద్యోగులు పాల్గొని సి పి ఎస్ విద్రోహ దినాన్ని నల్ల బ్యాచ్ తో నిరసన తెలియ చేయడం జరిగినది. కార్యక్రమం లో ఉద్యోగులు మండలం ఆర్ ఐ జ్యోతి, దివ్య, జి పి ఓ లు ప్రవర్ధన్ రెడ్డి, మల్ల రెడ్డి, నవీన్, కల్పనా, జూనియార్ అసిస్టెంట్స్ రమేష్, రామలింగశ్వర్ రెడ్డి,రికార్డ్ అసిస్టెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సుహాసిని కుటుంబ సభ్యులకు పరామర్శ

విశ్వంభర, సరూర్ నగర్ : ఎన్టీఆర్ నగర్ వాస్తు కాలనీకి చెందిన సుహాసిని రెడ్డి విదేశాల్లో చిక్కుకోవడం బాధాకరమ ని రంగారెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ బాధ్యుడు కే ఎస్ఆర్, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వాస్తు కాలనీలోని సుహాసిని రెడ్డి నివాసానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుహాసిని తండ్రి మహేందర్ రెడ్డితో మాట్లాడి ధైర్యం చెప్పారు. సుహాసిని రెడ్డిని సురక్షితంగా స్వదేశా నికి తీసుకురావడానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

హ్యేష్ ఆయిల్ సరఫరా చేస్తున్న ఏపీకి చెందిన ఇద్దరి అరెస్టు

విశ్వంభర, హైదరాబాద్: హ్యేష్ ఆయిల్ సరఫరా చేస్తున్న ముఠాపై హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 1.710 లీటర్ల హ్యేష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.21.37 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిందితులను ఏపీలోని అరకు ప్రాంతానికి చెందిన పొద్దు మోహన్ రావు, టి.బిస్తుదాస్‌లుగా గుర్తించారు. ఒడిశా నుంచి వీరు హ్యేష్ ఆయిల్ కొనుగోలు చేసి హైదరా బాద్‌లో విక్రయించేందుకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.
ఇందుకోసం వీరు ఆగస్టు 30న హ్యేష్ ఆయిల్ కొనుగోలు చేసి తర్వాత రోజు తెల్లవారుజా మున విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు రైలులో ప్రయాణించారు. సికింద్రాబాద్ చేరు కున్న తర్వాత ఆటోలో ఎస్ఆర్‌నగర్ వాటర్ ట్యాంక్ లైన్‌కు చేరుకుని కొనుగోలుదారుడి కోసం వేచి ఉన్నారు. ఈ క్రమంలో పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో త్వరగా డబ్బు సంపాదించేందుకు గంజాయి దందాలోకి వచ్చినట్లు నిందితులు అంగీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తప్పుడు కేసు పెట్టారని.. జైలు నుంచి వచ్చిన యువకుడి ఆత్మహత్య

విశ్వంభర, హైదరాబాద్: నగరంలోని చంపాపేట పరిధి సింగరేణి కాలనీలో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మేఘావత్ మహేశ్ ఇంట్లోనే ఉరివేసుకుని బలవన్మరణానికి పా ల్పడ్డాడు. యువతి ఆత్మహత్యకు కారణమనే కేసులో మహేశ్ గతంలో జైలుకెళ్లి ఇటీవలే విడుదలయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. తనపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని సూసైడ్ నోట్‌లో మహేశ్ పేర్కొన్నాడు. తప్పుడు కేసులు పెట్టిన వారిని వదలొద్దని విజ్ఞప్తి చేశాడు. యువకుడి ఆత్మహత్యతో సింగరేణి కాలనీలో ఉద్రిక్త పరిస్థి తి నెలకొంది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి

విశ్వంభర, భువనగిరి : యాదాద్రి జిల్లా భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై బీజేవైఎం కార్యకర్తలు మంగళవారం ఉదయం దాడి చేశారు. బీజేవైఎం కార్యకర్తలు ఒక్కసారిగా క్యాంపు కార్యాలయంలోనికి వెళ్లి అద్దాలు, పూలకుండీలు ధ్వంసం చేశారు. కార్యాలయం నేమ్ బోర్డుపై ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ చిత్రపటాలకు నల్ల రంగు పూశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని బీజేవైఎం కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. దీంతో క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది.

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్ కి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి

విశ్వంభర, హైదరాబాద్ : సంగం లక్ష్మీబాయి పేరు ను సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్ కి పెట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మన ఆలోచన సాధన సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు , తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ వ్యవస్థాపకులు వినయ్ కుమార్ యాదవ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు,ఉప్పు దండి సత్యా గ్రహం లో గాంధీ తో జైలు శిక్ష అనుభవించిన వీర వనిత , హైద రాబాద్ రాష్ట్రం నుండి మహిళా ఎమ్మెల్యే, ఉప విద్యా శాఖ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తొలి లోక్ సభ సభ్యురాలు సంఘము లక్ష్మీబాయి పేరు ను సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ ఖ్యాతిని నాటి నిజాం నిరంకుశ పాలనను, బ్రిటిషర్లను ఎదిరించి జైలు జీవితం గడిపిన ధీర వనిత స్వాతంత్ర్య సమర యోధురాలుగా ఎనలేని సేవలందించిన సంగం లక్ష్మీ బాయి విగ్రహం సెక్రటేరియట్ , అసెంబ్లీ ప్రాంగణం, ట్యాంక్ బండ్ పై పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నటువంటి వక్తలు, మేధావులు, బీసీ బహుజన, సామాజిక సంఘాల నాయకులు, నాయకురాలు మా ట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఇంత గొప్ప మహిళ ఉందనే విషయాన్ని బయటికి రాకుండా కుట్రలు చేసి నట్లుగా స్పష్టంగా అర్థమౌతుందని, ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి అందరూ డిమాండ్ చేస్తున్నటువంటి సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్ కు సంగం లక్ష్మీబాయి పేరు పెట్టా లని కోరారు.లేని పక్షంలో బీసీ బహుజన సామాజిక సంఘాలతో ఉద్యమ కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించారు. సంగం లక్ష్మీబాయి చిన్న తనంలోనే ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని,ఉన్నత విద్యను అభ్య సించడమే కాకుండా,విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఇందిరా సేవా సదన్ వ్యవస్థాపన చేసి,అందు లో ఎంతోమంది అన్నార్థులైన మహిళలకు ఆశ్రయం కల్పించి,వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయు రాలు అని అన్నారు .విద్యను అందరికీ అందించాలనే ఉద్దేశంతో సంగం లక్ష్మీబాయి విద్యాపీఠం ఏర్పాటు చేసినారు. ఒక పర్యాయం ఎమ్మెల్యే,ఉప విద్యాశాఖా మంత్రిగా, మూడు పర్యాయాలు లోక్ సభ సభ్యురా లిగా ఎన్నికైన ఏ మహిళ గానీ లేదని, అటువంటి మహిళామణి సంగం లక్ష్మీబాయి పేరు ఖచ్చితంగా పెట్టాల్సిందే అని ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, మంగిళిపల్లి శంకర్ గంగపత్ర, దుర్గా రాణి రజక, ఒట్టె జానయ్య యాదవ్, బొంగు ప్రసాద్ గౌడ్, చామకూర రాజు, పృథ్వీరాజ్ యాదవ్,మన తొలి వెలుగు రఘు,కాలోజీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యను శక్తి శాఖలో విలీనం చేయద్దు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

విశ్వంభర, హైదరాబాద్ : పాలిటెక్నిక్ విద్యార్థుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తా నని ఎమ్మెల్సీ కోదండరాం హామీ ఇచ్చారు. ఇందుకోసం ఉన్నతస్థాయి కమిటీలో వచ్చిన అవకాశాన్ని ఎట్టిపరిస్థితుల్లో వదులుకోను అని స్పష్టం చేశారు. సోమా జిగూడ ప్రెస్ క్లబ్ లో పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు జగన్, జనార్దన్ ఆధ్వర్యంలో జీవో 97ను రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక మంలో ఎమ్మెల్సీ కోదండరాం, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ బో యినపల్లి వినోద్ కుమార్, సీనియర్ జర్న లిస్టు పాశం యాదగిరి, విద్యార్థి నేతలు ఆజాద్, మందాల భాస్కర్, సుధీర్, శ్రవణ్ పాలిటెక్నిక్ విద్యార్థులు,పూర్వ విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్ వ్య వస్థలోనే విద్య, నైపుణ్యం రెండు ఉన్నాయని కోదండరాం అన్నారు. జీవో 97పై విద్యార్థు లు, నేతలు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. శక్తి స్కీంపై పట్టింపులకు పోతే కాంగ్రెస్ ప్ర భుత్వానిదే పరువు పోతుందని ఎంపీ ఆర్ కృష్ణయ్య సూచించారు. స్కిల్ లేనివాళ్లకి నైపుణ్యం నేర్పించాలని, డిప్లొమా విద్యా ర్థులకు ముందునుంచే స్కిల్ ఉందన్నారు. ఇందుకు సాక్ష్యం వారు ఏటా పొందుతున్న క్యాంపస్ ఉద్యోగాలే అని తెలిపారు. జీవో 97పై వెనక్కి తగ్గితే ప్రభుత్వానికే మంచి పేరు వస్తుందని వెల్లడించారు. ఒకవేళ మొండిగా వ్యవహరిస్తే పూర్తి స్థాయిలో ఉద్యమం చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చ రించారు. విద్యాశాఖలో ఉన్న ఎస్ బి టెట్ ను కార్మిక శాఖలోకి కలపడం సరికాదని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. తాము స్కిల్ యూ నివర్సిటీకి వ్యతిరేకం కాదన్న ఆయన... నైపుణ్య అభివృద్ధికి సాంకేతిక విద్యకి తేడా ఉంటదని గుర్తు చేశారు. ఎంత గొప్ప చరిత్ర, ట్రాక్ రికార్డు కలిగిన పాలిటెక్నిక్ విద్య వ్యవస్థను నాశనం చేసేందుకే జీవో 97ను తీసుకువచ్చారని విమర్శించారు. ఇకనైనా కళ్ళు తెరిచి శక్తి స్కీంను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయపరంగా కోర్టాడుతామని హెచ్చరిం చారు.

1,931 ఏఎన్ఎం పోస్టులు.. రెండో ప్రొవిజినల్ మెరిట్ లిస్టు విడుదల

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ (ఫిమేల్) పోస్టుల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరింది. మొత్తం 1,931 పోస్టుల భర్తీకి సంబంధించి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మంగళవారం సాయంత్రం రెండో ప్రొవిజి నల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసింది. 1:1.25 నిష్పత్తిలో అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 16 నుంచి 26వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం తుది మెరిట్ లిస్ట్, సెలక్షన్ జాబితాలను విడుదల చేస్తారు. ఈ పోస్టుల భర్తీ కోసం 2023 జులై 26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఏడాది మే 14న ప్రొవిజి నల్ లిస్ట్ విడుదల చేసి అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం జులై 10న తొలి తాత్కాలిక మెరిట్ జాబితాను విడుదల చేశారు. మరోసారి అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిశీలించాక తాజాగా రెండో తాత్కాలిక జాబితాను విడుదల చేశారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం అభ్యర్థులు హైదరాబాద్‌లోని వెంగళరావునగర్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌కు వెళ్లాల్సి ఉంటుంది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఈ నెల 28వ తేదీని రిజ ర్వ్‌డేగా నిర్ణయించారు. తమకు కేటాయించిన తేదీన వెరిఫికేషన్‌కు హాజరు కాలేకపోయిన వారు ఆ రోజు వెళ్లే అవకాశం కల్పించారు.

మట్టి వినాయకుడే మన భక్తికి ప్రతీక

- ప్రకృతి పరిరక్షణే నిజమైన బాధ్యత
- పీవోపీ విగ్రహాలకు స్వస్తి పలికి.. పర్యావరణహిత మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం
- ప్రజలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపు

విశ్వంభర, నాగోల్ : వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు. భక్తి పేరుతో ప్రకృతికి హాని కలిగించే విధానాలను ప్రోత్సహించకుండా, పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి గణనాథుడిని ఆరాధించా లని ఆయన సూచించారు.వినాయక చవితి సందర్భంగా నిర్వహిం చిన పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమంలో నాగోల్ లోని ఉప్పల నివాసం లో ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రజలకు మట్టి వి నాయకుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వినాయకుడిని భక్తితో పూజించడం ఎంత ముఖ్యమో.. ఆ వినాయకుడి పేరిట ప్రకృతిని కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత" అని పేర్కొన్నారు. "మట్టి వినాయకుడిని ప్రతిష్ఠిద్దాం... నీటి వనరులను కాపాడుకుందాం... పర్యావరణా న్ని పరిరక్షిద్దాం... మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం" అని ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా లైఫ్ సేవర్స్ వ్యవస్థాపకులు శివ నేత, రూపాయి ఫౌండేషన్ అనిల్, సర్వ్ ఫర్ నీడీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ గుప్తా, వాస్ ఫౌండేషన్ విజయ్, అను చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అను తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి: హరీశ్‌రావు

విశ్వంభర, హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మంచి కంటే సృష్టించిన విధ్వంసమే ఎక్కువ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించా రు. దీనికి విద్యార్థుల భవిష్యత్తే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనకు నేటితో వెయ్యి రోజులు పూ ర్తయ్యాయని పేర్కొంటూ 'ఎక్స్'లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై విమర్శలు గుప్పించారు. "ప్రతిపక్షాలపై అసత్యాలు ప్రచారం చేయడంపై ఉన్న శ్రద్ధ.. క్షేత్రస్థాయిలో పిల్లలు పడుతున్న గోస మీద ఎందుకు లేదు? ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీలు విద్యార్థులను వేధిస్తున్నాయి. కష్టపడి చదువు కున్నా సర్టిఫికెట్లు చేతికి రాక.. అటు ఉద్యోగాలకు, ఇటు పైచదువులకు వెళ్లలేక వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

ఘనంగా వన మహోత్సవం

విశ్వంభర, హాలియా : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండల ఆర్యవైశ్య సంఘం, మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆధ్వ ర్యంలో వనమహోత్సవం నిర్వహించారు ..ఈ సందర్భంగా ఆటపాటలతో డ్యాన్సు లతో పసందైన విందును ఏర్పాటు చేసి చిన్నారుల ఆటలతో మహిళల కోలాటాల తో యువకులకు కేరింతలతో వన మహో త్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.. అనంతరం నూతనంగా ఎన్నికైన అనుముల మండల ఆర్యవైశ్య సంఘం హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుముల మండల యువజన సంఘం హాలియా పట్టణ యువజన సంఘం కార్యవ ర్గం చే నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలు కుంట్ల చంద్రశేఖర్ గారు ప్రమాణస్వీకారం చేయించారు..ఈ కా ర్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటే శ్వర్లు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకో బడిన అనుముల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోలా సైదులు ప్రధాన కార్యదర్శిగా కొండూరు గణేష్ కోశాధికారిగా కట్ట మనోహర్..
హాలియా పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా మంచుకొండ ప్రభాకర్ కా ర్యదర్శిగా మంచుకొండ శ్రీను కోశాధికా రిగా ఆకీ నాగరాజు అనుముల మండలం యువజన మహాసభ అధ్యక్షులు గా బచ్చు వెంకన్న కార్యదర్శిగా సముద్రాల అరవింద్ కోశాధికారిగా తేలప్రోలు ఉదయ్ కుమార్ పట్టణ ఆర్యవైశ్య యువజన మహాసభ అధ్యక్షులుగా బచ్చుసతీష్ కార్యదర్శిగా గందే మహేష్ కోశాధికారిగా ఊరే వినోద్ లచే నల్లగొండ జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శెట్టి శ్రీనివాస్ కోశాధికారి జె నీ నాలా వెంక టేశ్వర్లు అదనపు ప్రధాన కార్యదర్శి తేలు కుంట్ల జానయ్య రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, నల్ల గొండ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గుండా నాగరాజు, వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ చైర్మన్ చిట్టి ప్రోలు యాదగిరి, హాలియా మున్సిపాలిటీ ఐదో వార్డ్ కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణ సాగర్ గారు,అను ముల మండల ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి వాసులు ,వీరమళ్ళ కృ ష్ణయ్య, హాలియా పట్టణ గౌరవ అధ్యక్షులు కొత్తమాసు శ్రీనివాస్,గౌరవ సలహాదారులు చిత్తనూరు జనార్దన్ చీదేళ్ల లింగయ్య, కొత్త మాసు కృష్ణమూర్తి, తేలప్రోలు శేఖర్, ముఖ్య సలహాదారులు వెంపటి శ్రీనివాస్, సము ద్రాల శ్రీనివాస్, మంచి కొండ వెంకటేశ్వర్లు, పాంపాటి శ్రీనివాస్, కిరాణం అసోసియేష న్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాస్, మరియు గందె పాపారావు పాంపాటి పాండయ్య , చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కొండూరు వెంక టేశ్వర్లు, రేపాల వెంకన్న, చిదేళ్ళ శ్రీకాంత్, కొండూరు శోభన్ బాబు, పెట్నకోట శ్రీనివా స్ మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు యువకులు చిన్నారులు పాల్గొ న్నారు.

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి టీపీసీసీ ఈసీ కోఆర్డినేషన్ కమిటీ వినతిపత్రం

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : తెలంగాణలో ఎలక్షన్ కమిషన్ ద్వారా జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో 73 లక్షల మంది ఓటర్లను డ్రాఫ్ట్ ఓటర్స్ లిస్ట్ నుంచి తొలగించారని, ఈ తొలగించిన 73 లక్షల మంది ఓటర్లని ఇంటింటికి వెళ్లి రీ వెరిఫికేషన్ చేయాలని కోరుతూ టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ బృందం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. మంగళవారం కమిటీ చైర్మన్, పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు వాజిద్ హుస్సేన్ తో కలిసి సీఈసీని కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫేస్2 లో భాగంగా నోటీస్‌ల విచారణ సమయంలో చాలా మంది ఓటర్లు వారు ఏన్యుమరేషన్ ఫామ్ సబ్మిట్ చేసినట్టు అక్నాలెడ్జిమెంట్ ఉన్నాగాని వారిని ఏఎస్డీడీ లిస్టులో పెట్టి డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు నుండి తొలగించారన్నారు. ఎస్డీడీలో ఉన్న ఓటర్ల చిరునామాతో ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా ఎన్నోసార్లు కోరామని, కానీ, ఇప్పటికీ వారి చిరునామాతో కూడిన వివరాలు ఇవ్వలేదని రాజేష్ కుమార్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ద్వారానే ఈ జాబితాలో ఉన్న 73లక్షలకు పైగా ఓటర్లని బీఎల్ఏలతో కలిసి రివెరిఫికేషన్ చేసి అర్హులైన ఓటర్లని తుది జాబితాలో చేర్చే విధంగా చూడాలని కోరామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎలక్షన్స్ లేనందున క్లేమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ సమయాన్ని 16 సె ప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు పొడిగించి, ఓటర్లకు తగిన సమయం ఇవ్వాలని రాజేష్ కుమార్ కోరారు. నో మ్యాపింగ్ మరియు అనమలి జాబితాని బీఎల్ఏల ద్వారా ఇవ్వాలని సీఈఓ చెప్పినా, బీఎల్ఏలు ఈ వివరాలు ఇవ్వలేకపోతున్నారన్నారు. ఈ వివరాలను పోలింగ్ బూత్ వారీగా ఈఆ ర్ఓల ద్వారా ఇవ్వాలని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 6 మరియు 13 తేదీన వచ్చే ఆదివారాలని స్పెషల్ క్యాంపెనింగ్ డేస్ గా ప్రకటించి ఆరోజు బీఎల్ఏలు వారి పోలింగ్ బూత్ లలో ఉండి కొత్త ఎన్రోల్మెంట్ మరియు ఇతరత ఫారం లను స్వీకరించాలని, ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఫారం 6,7, 8 లను సరిపడినంతగా బీఎల్ఓల దగ్గర ఉండేటట్టు చూడాలి, ఓటర్లు అక్కడే ఫారం నింపి సబ్మిట్ చేసే విధంగా చూడాలని కోరామని రాజేష్ కుమార్ చెప్పారు.

సర్వీస్ బుక్ పోయినది

యాదాద్రి భువనగిరి జిల్లా,రాజపేట మండలం, బసంతాపురం గ్రామానికి చెందిన జంగిటి అయిలయ్య తండ్రి సత్తయ్య కు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగ సర్వీస్ బుక్ ఆగస్టు5 2026న పోయింది.పని నిమిత్తం బైక్ పై బసం- తపురం నుండి రాజాపేట కు వెళ్తుండగా మార్గమధ్యంలో సర్వీస్ బుక్ ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్ కు 9908775853 సంప్ర- దించగలరు.

సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానా- న్ని అమలు చేయాలని భోజన విరామ సమయంలో న